01ATP30F_01ATP30F.qxd 30-11-2025 PM 11:33 Page 1



# “డాక్టర్లు“ గా అవతారం ఎత్తిన“యాక్టర్లు“..!

- కంటి వైద్యం పేరుతో కల్తి వైద్యం...!
- చేసింది సాధారణ కోర్సులు...చేస్తోంది ఆపరేషన్లు...!
- చోద్యం చూస్తున్న జిల్లా వైద్య శాఖ అధికారులు...!
- వైద్య శాఖ మంత్రి ఇలాఖలో నకిలీ వైద్యుల లీలలు...!

**ధర్మవరం,నవంబర్ 30, ప్రభాతవార్త**

**ధర్మవరంలో నకిలీ కంటి వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వైద్య వృత్తికే కళంకం వచ్చేలా వ్యవహరిస్తున్నారు. చదివింది సాధారణ కోర్సే అయినా.. ఎంబీబీఎస్ రేంజ్ లో ట్రీట్ మెంట్ చేస్తూ...రోగులను బోల్తా కొట్టిస్తున్నారు.**

ధర్మవరం పట్టణంలో ఖరీదైన కళ్లద్దాలు, కంటి ఆపరేషన్లంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. ఇది చాలదన్నట్టు మరికొంతమంది ప్రబుద్ధులు వీరి ఖరీదైన కల్తీ వైద్యానికి పొలిటికల్ పైత్యం కూడా కలిపి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తమ అనుచరుడే అన్నట్టు వైద్య శాఖా జిల్లా అధికారుల వద్ద ప్రగల్బాలు పలుకుతున్నారు. ఈ ప్రబుద్ధులు నిర్వహిస్తున్న కంటి ఆసుపత్రి తనిఖీకి వచ్చిన జిల్లా వైద్య శాఖ అధికారిణి ని ఆమె ఐడి కార్డు చూపి తనిఖీ చేయాలని జిల్లా అధికారిణికే షాక్ ఇచ్చిన అతి ప్రసంగ కల్తీ కంటి వైద్యులు మన ధర్మవరంలో డాక్టర్లుగా యాక్టింగ్ చేస్తున్నారు. అనేకమార్లు జిల్లా వైద్య శాఖ అధికారులు మమ అనిపించే తనిఖీలు నిర్వహించి నివేదికలు పంపి చేతులు దులుపుకుంటారు. కానీ ఫలితం ఏముంది... ఈ శంకర్ దాదా ఎంబిబిఎస్ కల్తీ కంటి వైద్యుల ఆగడాలకు అడ్డు కట్టమాత్రం వేయలేకపోతున్నారు. ధర్మవరంలో ప్రముఖంగా కార్పొరేట్ తరహాలో కంటి వైద్యులుగా డాక్టర్లుగా యాక్టర్లు బాగానే ప్రజల వద్ద తమ కల్తీ వైద్యం చేసి ఖరీదైన అద్దాలు, ఖరీదైన మందులు అమాయక ప్రజలకు అంటగట్టి అధిక మొత్తంలోనే సంపాదిస్తున్నారు. డాక్టర్లుగా మారిన యాక్టర్లు చేసే హంగామా అంతా ఇంతా కాదు. ఆ “డాక్టర్లు“ అనే “యాక్టర్లు“ చేసే హడావుడి.... హంగామా కథేందో వార్త ప్రతినిధుల బృందం మీ ముందు ఉంచుతోంది. తనిఖీకి వచ్చిన జిల్లా ఉన్నతాధికారిణి నే ఐడి కార్డు చూపమని అడిగారంటే ధర్మవరంలో ఈ నకిలీ కంటి వైద్యుల ఆగడాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ఇట్టే అర్థమయిపోతుంది. ఒక్కో రోజు ఒక్కో కల్తీ కంటి డాక్టర్ వ్యవహారాలు ఆధారాలతో సహా మీ ముందు ఉంచబోతున్నాం... చెవులు మూసుకుని చోద్యం చూస్తున్న జిల్లా వైద్య శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి....! ధర్మవరం పట్టణంలో వీరి ఆగడాలకు చెక్ పెట్టేందుకు ఓ సీనియర్ కంటి వైద్యుడు అనేకమార్లు ఆ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా...పట్టించుకున్న పాపాన పోలేదని సీనియర్ ప్రభుత్వ కంటి వైద్యులు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు.ధర్మవరం మండలం ఓబులు నాయన పల్లి కి చెందిన ఒయువతి కంటిలో నీరు కారుతోందని ధర్మవరం పట్టణంలోని సబ్ జైల్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వెళ్ళింది. అక్కడ శంకర్ దాదా ఎంబిబిఎస్ డాక్టర్ గా యాక్టింగ్ చేస్తున్న అతి ప్రసంగి తన వచ్చిరాని వైద్యం చేయడంతో పాటు హైదరాబాదులోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి మళ్లీ సండే రెఫర్ చేసి ఏకంగా 80 వేల రూపాయలు బిల్లు కట్టించి తన కార్పొరేట్ కల్తీ వైద్యం గుర్తిండి పోయేలా చేసాడు.



# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 01 డిశంబర్ 2025 పేజీలు : 04

# ఉద్యోగుల పదోన్నతుల్లో జాప్యం తగదు

**- ఉద్యోగ సంఘాలతో చర్చించి అర్హులకు తక్షణం న్యాయం చేయాలి - దాడుల పట్ల ప్రభుత్వం, ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలి - ఏపి పిటిడి(ఆర్టీసి) ఎంప్లాయిస్ రాష్ట్ర పధాన కార్యదర్శి జి.వి.నరసయ్య**







ఆర్టీసి‘ఎంప్లాయిస్’ ఉద్యోగుల విస్తత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు జి.వి.నరసయ్య, హాజరైన ఉద్యోగులు

**అనంతపురం నవంబరు30 ప్రభాతవార్త**

ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతుల్లో న్యాయపరమైన సమస్యలంటూ జాప్యం చేయడం తగదని, తక్షణం ఉద్యోగ సంఘాలతో చర్చించి అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని ఏపి పిటిడి (ఆర్టీసి) ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. గత 6 ఏళ్లుగా ఆగిపోయిన పదోన్నతులను ఆర్టీసి విసి అండ్ యండి చొరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎట్టకేలకు ఆర్టీసి ఉద్యోగుల దయనీయ దుస్తితిని గమనించి దీపావళి కానుకగా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో అర్హులైన ఆర్టీసి ఉద్యోగులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకోవడంతో పాటు కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారన్నారు. అయితే ఈ పదోన్నతుల్లో న్యాయపరమైన సమస్యలున్నాయంటూ బూచి చూపిస్తూ ఆలస్యం చేయడం తగదన్నాడు. స్థానిక వి.కె.భవన్‌లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా సంస్థ(ఏపి పిటిడి) యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యదర్శి పి.ఎస్.ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా అధ్యక్షుడు ఆర్.విజయ భాస్కర్‌రెడ్డి అధ్యక్షత వహించాడు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య మాట్లాడుతూ ఉద్యోగుల పదోన్నతులపై ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినా, రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాల్లోని 15 డివిజన్లలో న్యాయపరమైన అండంకులు వచ్చాయని తాత్కాలికంగా పదోన్నతులు నిలిపివేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశాడు. ఏదైన సమస్యలుంటే ఉద్యోగ సంఘాలతో చర్చించి అర్హులందరికీ తక్షణం పదోన్నతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశాడు. కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకం విజయవంతం చేయడానికి ఎన్ని ఇబ్బందులు ఎదురౌతున్నా ఎంతో సహనంతో విధులు నిర్వర్తిస్తున్నారని, పలు మార్లు విధుల్లో వున్న ఉద్యోగుల పట్ల దుర్భాషలాడడమే కాకుండా బౌతిక దాడులకు కూడా గురౌతున్న విషయం ప్రభుత్వానికి, అధికారయంత్రాంగానికి తెలిసిన విషయమేనన్నాడు. ఈ పథకం మరింత విజయం కావడానికి ఇపుడున్న బస్సులకు అదనంగా నూతనంగా 3వేలు కొత్త బస్సులు, 10వేల మంది సిబ్బందిని నియమించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. జోనల్ అధ్యక్షుడు కె.కె.కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల చోటుచేసుకుంటున్న దాడుల పట్ల ప్రభుత్వం, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని దాడులకు పాల్పడేవారిపై కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు. అనంతరం జిల్లా నాయకులు జిల్లాలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, బస్సులు కండీషన్, విధుల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న మానసిక ఇబ్బందులు, బస్సులు కొరత, ప్రస్తుత బస్సుల కండీషన్స్, ఉచిత ప్రయాణికులు బస్సుల్లో సామర్థ్యానికి మించి ప్రయాణిస్తుండడం వల్ల చోటుచేసుకునే పరిస్థితులపై సుధీర్ఘంగా చర్చించారు. అనంతరం జిల్లా కోశాధికారిగా వుంటూ అనంతపురం డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.రామకృష్ణ పదవీ విరమణ చేయడంతో యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జోనల్ నాయకులు కె.కొండయ్య,ఎన్.సి.శేఖర్,ఎం.ఆర్. ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు సి.గోపాల్, డి.ఓ.రత్నం, జి.మల్లికార్జున, జిల్లా నాయకులు కె.కల్లప్ప, ఏ.లోకేష్‌కుమార్‌లతో పాటు సత్యసాయి జిల్లా నాయకులు బి.ఆదినారాయణతో పాటు 7 డిపోల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

**- కార్యకర్తల సమావేశంలో పరిశీలకులు అజయ్‌సింగ్, తులసి రెడ్డి**





సమావేశంలో మాట్లాడుతున్న ఎఐసిసి పరిశీలకులు ఎంఎల్ఎ డా.అజయ్‌సింగ్

**కదిరి, నవంబర్ 30 ప్రభాతవార్త**

ఏపిలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం కోసం కలిసి కట్టుగా కృషిచేద్దామని ఏఐసిసి పరిశీలకులు కర్ణాటక ఎమ్మెల్యే డా.అజయ్‌సింగ్, కాంగ్రెస్‌పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని అత్తర్ రెసిడెన్సీలో కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం (సంఘటన్ శ్రీజన్ అభియాన్) కార్రకమం నిర్వహించారు. కార్యక్రమానికి అజయ్‌సింగ్, తులసిరెడ్డి, మాజీ శాసనసభ్యురాలు కమలమ్మ, సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనాయతుల్లాలు హాజరవ్వగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షానవాజ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాష్టానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ లాంటి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా, విభజన చట్టంలోని అనేక అంశాలు అమలు చేయకుండారాష్టానికి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు వైకాపా, టిడిపి, జనసేనలు బిజెపి చేతిలో కీలుబొమ్మల్లా మారి రాష్ట్ర శ్రేయస్సు మరిచిపోయాయన్నారు. వైకాపా, టిడిపి పాలనలో రాష్ట్రం పరిస్థితి అప్పుల కుప్పగా మారిందని, రైతులపరిస్థితి దయనీయంగా తయారైందని, మద్యం ఏరులై పారుతోందని, ప్రతి గ్రామంలోనూ జూదం విచ్చల విడిగా సాగుతోందని, రాష్ట్రంలో కక్ష రాజకీయాలు రోజురోజుకు పెరుగుతూ పోతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరల అధికారంలోకి రావాల్సి న చారిత్రాత్మక ఆవశ్యకత ఎంతైనా ఉందని వచ్చే ఎన్నికల్లో పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేపట్టిందని అందులో భాగంగానే జిల్లా కమిటీని బలోపేతం చేసే పనిలోభాగంగా సంఘటన శ్రీజన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అల్లాబకాష్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైనుల్లా, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 30 ప్రభాతవార్త**

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు...నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కార్మిక వర్గం వర్గ చైతన్యంతో పాలకవర్గ విధానాలను తిప్పికొట్టాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్**





ఏ ఐ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 30 ప్రభాతవార్త**

కార్మిక వర్గం వర్గ చైతన్యంతో పాలకవర్గ విధానాలను తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఆదివారం అనంతపురం జిల్లా ఏఐటియుసి విస్తృత కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం అనంతపురం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరిగింది.ఈ సమావేశాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంపద సృష్టిస్తున్న కార్మిక వర్గం పైన దేశానికి వెన్నుముకైనా రైతన్నలపైన కక్షగట్టుకొని కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకు రావడం,రైతు వెన్ను విరిచే మూడు నల్ల చట్టాలను తీసుకురావడం ద్వారా కార్మిక వర్గ రైతాంగం పైన కేంద్ర ప్రభుత్వ దాడి మొదలైందని వీటిని తిప్పి కొట్టేందుకు గత 78 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటాలు ఐక్య పోరాటాలు జరుగుతున్నాయని ఐక్య పోరాటాలను సమ్మెలను ఆందోళనలను పెడా చెవిన పెట్టి నవంబర్ 21 నుండి 4 లేబర్ కోడ్ లు అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని ఈ విధానాలను తృప్తి కొట్టేందుకు కార్మిక వర్గం వర్గ చైతన్యముతో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టేందుకు సమాహితం కావాలని రవీంద్రనాథ్ పిలుపు నిచ్చారు. ఏఐటియుసి దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలకు నాంది పలికిందని చట్టాలు రద్దయి కోడ్ లుఅమలులోకి వచ్చిన వాటి ద్వారా కార్మిక వర్గానికి జరిగే నష్టాలను అంచనా వేసుకుని కార్మిక వర్గం ఉన్న హక్కులు కోల్పో కుండా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఐక్య ఉద్య మాలకు నాయకత్వం వహించి అనేక సమస్యల పరిష్కారానికి పోరాటాల నిర్వహిస్తున్నామని,సమస్యలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించామని అదే పోరాట స్ఫూర్తితో రద్దు చేసిన చట్టాలను పునరుద్ధరణ కోసం నాలుగు లేబర్ కోడ్ లు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు సమయతం కావాలని నిర్మాణ సమస్య పరిష్కరించుకొని జిల్లాలో ఉన్న అన్ని ఏఐటియిసి అనుబంధ సంఘాల మహాసభలు నిర్వహించుకొని మార్చి చివరి వారంలో ఏఐటియిసి జిల్లా మహాసభలు గుంతకల్లులో జరపాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి వి.కృష్ణుడు, నగర అధ్యక్షులు జి చిరంజీవి, జిల్లా ఆఫీస్ బేరర్ లు సి.రాజు, గోవిందు, ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు శంకర్, జిల్లా నాయకులు రాజశేఖర్, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాష, ఆటో యూనియన్ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కృష్ణనాయక్,హమాలి యూనియన్ జిల్లా కార్యదర్శి అక్బర్, మెడికల్ యూనియన్ జిల్లా కార్యదర్శి మనోహర్, మెడికల్ యూనియన్ రాష్ట్ర నాయకులు శోభారాణి,మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు వేణుగోపాల్, ఆటో యూనియన్ నాయకులు దుర్గ ప్రసాద్, నాయకులు నాగరాజ్, ప్రసాద్, నారాయణ, నాగరాజ్, షేక్షావలి, గంగాధర, వెంకటేష్,చిదంబరం,రామాంజనమ్మ పాల్గొన్నారు.

# తప్పు చేస్తే ఏ పార్టీ వారైనా శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లక తప్పదు : ఎమ్మెల్యే దగ్గుపాటి



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, హాజరైన లబ్ధిదారులు

**అనంతపురం నవంబర్ 30 ప్రభాతవార్త**

తప్పు చేస్తే ఏ పార్టీ వారైనా శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లక తప్పదని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఆదివారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 34 మందికి రూ.23.08 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో వైసిపి నాయకులు గత కొన్ని రోజులుగా ఇష్టానుసారం దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ఎవరు గొడవలు పడ్డా పోలీసులు ఉపేక్షించారని వారికి పూర్తిస్థాయిలో స్వేచ్ఛనిచ్చామన్నారు. గతంలో వైసిపి నాయకుల లాగా ఇళ్ల వద్దకు పిలిపించుకొని ఫలానా వారిని అరెస్టు చేయండి అని చెప్పే విధానం ఇక్కడ లేదన్నారు. ఇక్కడ ఎవరైనా సరే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే టిడిపితో సహా ఏ పార్టీ వారిపైన అయినా చర్యలు ఉంటాయన్నారు. దాడులు చేసిందే కాక తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చూడండి అంటూ కొంతమంది నాయకులు హెచ్చరిస్తున్నారన్నారు. కొందరు రప్పా రప్పా అంటే మరికొందరు చంపుతామన్న పోస్టర్లు పెడుతున్నారన్నారు. వీరంతా అధికారంలోకి వచ్చేది కల్లా అని.. మరో 20ఏళ్ల మా దరిదాపుల్లో కూడా ఉండరని దగ్గుపాటి అన్నారు..

# రాష్ట్రంలో గంజాయి అమ్మకాలు ప్రమాదంగా మారాయి

**- ఎక్కడ చూసినా మద్యం బెల్ట్ షాపులు - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ ధ్వజం**

**అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో గంజాయి అమ్మకాలు అత్యంత ప్రమాదంగా మారాయని, విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు, గంజాయి అమ్మకాలు సాగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులే లక్ష్యంగా చిలువుడిగా గంజాయి అమ్మకాలు సాగుతున్నాయని, గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని సీఎం, డిప్యూటీ సీఎం మాటలకు ఆచరణలో జరుగుతున్న దానికి పొంతనలేదని ఆయన ఆక్రోషం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలోని ఆర్డీటీ కాలనీలో జరిగిన సిపిఎం నేత పెంచలయ్య హత్యపై సిపిఎం అనంతపురం జిల్లా కమిటీ తీవ్రంగా నిరసించింది. పెంచలయ్య హంతకులను కఠినంగా శిక్షించాలని అనంతపురం నగరంలోని నీలిమా సర్కిల్ వద్ద ఆదివారం మానవహారం నిర్వహించారు. నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, బి.శ్రీనివాసులు, ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎం.కృష్ణమూర్తి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి.నిర్మల, టి.రామాంజనేయులు, నగర నాయకులు వలి, ఇర్ఫాన్, మసూద్, ప్రకాష్ రెడ్డి, నాయకులు చంద్రిక, అశ్విని, రాజా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి మద్యం బెల్ట్ షాపుల వల్ల శాంతి భద్రతలకు తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు. నెల్లూరు రూరల్ మండల పరిధిలో పెద్ద ఎత్తున గంజాయి మాఫియా అరాచకాలను వాటి వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు తన పాటల ద్వారా ప్రచారం చేస్తున్న సిపిఎం ప్రజానాట్యమండలి నాయకులు పెంచలయ్యను గంజాయి అమ్మకందారులు అత్యంత కిరాతకంగా హత్య చేశారన్నారు. గంజాయి అమ్మకాలపై ఉక్కు పాదం మోపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చేబుతున్న మాటలకు గంజాయి గుండాలు ఏ మాత్రం ఖాతరు చేయడంలేదని ఈ హత్య రుజువు చేసిందన్నారు. రాష్ట్రంలో గంజాయిని లేకుండా చేస్తామని నోటితో చెబుతూ చేతుల్లో బెల్ట్ షాపులు, బ్రాందీ షాపులను పెంచేసారు. విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని గంజాయి అమ్మకాలు పెరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వున్నారు. గంజాయి అమ్ముతున్న వారినపై పోలీసులు సకాలంలో చర్యలు తీసుకోకపోవడం వలన పెంచలయ్య హత్యకు గురయ్యాడు అని, పోలీసులపైనే దాడులు చేసే స్థాయికి హంతకులు చేరారంటే వారికి రాజకీయ అండదండలు ఎంత బలంగా వున్నాయో అర్థమవుతుంది అన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి వెంటనే స్పందించి పెంచలయ్యను హత్య చేసిన వారినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ ఆయన చేశారు. ఖజానా నింపుకోవడంపైన ఉన్న దృష్టి గంజాయి మద్యం నియంత్రించక పోవడం దారుణమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మాట్లాడుతూ.. పెంచలయ్యను హత్య చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.





నగరంలో మానవహారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

# అక్రమాలకు పర్మిట్..!

**- నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు- ప్రత్యేక పోలీసుల దాడులు**

**యాడికి(తాడిపత్రి), నవంబరు30, ప్రభాతవార్త**

సీసాపై బాదేస్తున్నా,పక్కాగా లాగేస్తున్నా కళ్లప్పగించి చూడటం అబ్కారీవారికే చెల్లింది.నిబంధనలు తొక్కిపెట్టి అడ్డగోలు విక్రయాలు చేస్తున్నా అడిగేవారు లేరు.అధికారులు అమ్మకాల లక్ష్యాలను చూసుకుంటుండగా ‘చుక్క’ కథ పక్కాగా పక్కదారి పడుతోంది. బార్లను తలపించేలా నిర్వహిస్తున్న పర్మిట్ గదులు, సమయపాలన లేకుండా తెరుచుకుంటున్న దుకాణాలు, పట్టుగొడుగుల్లా పుట్టుకొచ్చిన గొలుసు దుకాణాలు వెరసి ఇష్టారాజ్యంగా మారింది. ధరల నియంత్రణలోనూ పట్టుతప్పే పరిస్థితి నెలకొంది. దారి తప్పుతున్న పర్యవేక్షణతో మద్యం విక్రయాలకు కొంచెం కిక్కుంది..దానికో లెక్కుంది అనే రీతిలో పరిస్థితి తయారైంది. వీటన్నింటిపై నిఘావేసిన ప్రత్యేక పోలీసు బృందం ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 6.30 గంటలకే యాడికిలోని పర్మిట్ గదులపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. అప్పటికే ఒక్కో పర్మిట్ గదిలో 150 సీసాలకు పైగా విక్రయాలు సాగించినట్లు తాగిపడేసిన సీసాలు ప్రత్యేక పోలీసులకు దర్శనమిచ్చాయి. సహజంగా మద్యం దుకాణాలు తెరచిన తర్వాతనే ఈ పర్మిట్ గదులు తెరవాల్సి ఉండగా తెల్లవారుజామున 5 గంటలకే తెరచి మద్యం దుకాణాలు తెరచే 10 గంటల లోపే అధిక ధరలకు విక్రయిస్తూ మందుబాబుల నుంచి సొమ్ము చేసుకుంటున్నట్లు ఈ దాడులతో తేటతెల్లమైంది. ప్రత్యేక పోలీసు దాడుల్లో ఒక పర్మిట్ గది నుంచి 35 మద్యం సీసాలను, మరో పర్మిట్ గది నుంచి 14 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. దీంతో నారాయణ, రవి అనే నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమణయ్య తెలిపారు.



పర్మిట్ గదిలో తాగిపడేసిన మద్యం సీసాలు. (ఇన్‌సెట్లో) ప్రత్యేక పోలీసులు పట్టుకున్న మద్యం సీసాలు

**రాయలసీమ వారసత్వ స్ఫూర్తిని కవులు సమాజానికి అందించాలి**

**వైసిపి కోటి సంతకాల కార్యక్రమం ఒక పెద్ద డ్రామా**

**ఎన్ఎస్ఎస్ నినాదం ప్రజాస్వామ్య జీవన సారాంశాన్ని ప్రతిబింబిస్తుంది**

4>>

02ATP30_02ATP30.qxd 30-11-2025 PM 11:39 Page 1



## అన్నదానానికి మాజీ కౌన్సిలర్ విరాళం



పూజల్లో పాల్గొన్న దాతలు

**హిందూపురం నవంబర్ 30 ప్రభాతవార్త**

పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలాధారణ భక్తులకు నిత్య అన్నదానం చేస్తున్న విషయం తెలిసిందే. సూగూరు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జి రామకృష్ణప్ప, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జిఆర్ హరినాథ్ గౌడ్ ఈ కార్యక్రమానికి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అన్నదానం కోసం తమ వంతు సహకారం ఇచ్చేందుకు ముందుకు వచ్చి రూ. 20,000 ను మున్సిపల్ చైర్మన్, అన్నదాన కమిటీ చైర్మన్ రమేష్ కుమార్ కు అందజేశారు. కార్యక్రమంలో గురు స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా శోభారాణి



**అగళి, నవంబర్ 30 ప్రభాతవార్త**

అగళి పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్ఐగా పి.శోభారాణి ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరు ప్రస్తుతం నంద్యాల ఎస్పి స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో వీరు పెద్ద పుంజూరు, తంబల్లపల్లి, మదనపల్లి తదితర ప్రాంతాల్లో పని చేస్తూ బదిలీపై అగళి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన ఎస్ఐగా వచ్చిన శోభారాణి ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్లను మండల పరిస్థితులపై ఆరా తీయగా అగళి మండలం ప్రశాంతతకు మారుపేరని ఇక్కడ క్రైం రేటు తక్కువగా ఉంటుందని, మీ స్వస్థలానికి పోలీస్‌స్టేషన్ దూరం ఉండవచ్చుకానీ ఇక్కడ అన్ని విషయాల్లో ప్రజలు పోలీసులకు సహకరిస్తారని విలేకరులు తెలిపారు. వీరి వెంట ఎఎస్ఐ శ్రీరాములు తదితరులు ఉన్నారు. కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన శోభ రాణికి జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, మాజీ ఎంపిపి బసవరాజు, నాయకులు ఈశ్వర్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## అగ్రనేతల సభలో...జిల్లా అధ్యక్షులు రవీంద్రనాయక్



సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు

**గోరంట్ల, నవంబర్ 30 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో అంబేద్కర్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ మీటింగ్‌లో శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు, గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు చక్రినాయక్, జనరల్ సెక్రటరీ రాంబాబునాయక్‌లు హాజరయ్యారు. రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ పిలుపు మేరకు పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు మూడే రవీంద్రనాయక్‌తో పాటు జిల్లా నాయకులు ఆ మీటింగ్‌లో పాలు పంచుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న వైసిపి యువ నేత రాజశేఖర్‌రెడ్డి



గృహప్రవేశంలో పాల్గొన్న వైసిపి నేత రాజశేఖర్‌రెడ్డి

**గోరంట్ల, నవంబర్ 30 ప్రభాతవార్త**

మండలంలోని బూదిలి గ్రామానికి చెందిన షఫీసాబ్ గృహప్రవేశ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశాయి నాగిరెడ్డి కుమారుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దేశాయి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి ఆ కుటుంబ సభ్యులతో మమేకమై యోగక్షేమాలు అడిగి తెలుసుకుని గృహప్రవేశ కానుకలను ఆ కుటుంబ సభ్యులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రాస్తా వివాదంతో నేలకొరిగిన చీనీ చెట్లు



నరికి వేసిన చీని చెట్లను చూపిస్తున్న రైతు

**తాడిమర్రి నవంబర్ 30 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని చిల్లా కొండయ్య పల్లి గ్రామంలో రాస్తా వివాదంతో రైతు కొంకా తిరుపాలు అనే రైతు సర్వే నెంబర్ 24 లో ఐదు సంవత్సరాల క్రితం 300 సినీ చెట్లు నాటారు. అందులో 75 చీని చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి నరికి వేశారు. గత 50 సంవత్సరాలుగా రాస్తా నుంచి వెళుతున్న రైతులును అడ్డగించడానికి దారిలో జెసిబి తో గుంత తీయించారు. ఈ విషయం తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా నవంబర్ 27వ తారీకు తాహసిల్దార్ పొలంలోకి వెళ్లి రాస్తా అడ్డంకి లేకుండా జెసిబి తో గుంత మూయించి దారి ఏర్పాటు చేశారు. 28వ తారీకు తాహసిల్దార్ నిర్ణయాన్ని ఉల్లంఘిస్తూ రైతు మళ్లీ గుంత తీయించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి చీని చెట్లను నరికేశారు. దారి వివాదంతోనే ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని సంబంధిత రైతు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో ఐదు సంవత్సరాల నుంచి కాపాడుకుంటూ వచ్చిన పంటను దారుణంగా నరికే వేసారని రైతు వాపోయారు. ఈ ఘటనతో సుమారు పది లక్షల రూపాయలు వరకు నష్టం వాటిల్లిందని రైతు తెలిపారు. పోలీసులు నిజా నిజాలు తెలుసుకుని ఎవరీ దారుణాని వడి కట్టారో కఠినంగా శిక్షించాలని రైతు కోరారు.

## దొంగ అరెస్ట్

- 47 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరీ

**పావగడ, నవంబర్ 30 ప్రభాతవార్త**

పావగడ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన చోరీలకు పాల్పడిన హిందూపురం రహమత్ నగర్‌కు చెందిన సయ్యద్ నూరుల్లా(38)ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 47 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల మేరకు పావగడ పట్టణంలోని గంగా ఎంటర్‌ప్రైజెస్ అంగడిలో రూ.82 వేలు, శ్రీదేవి లేఔట్‌లో చాంద్‌బాషా ఇంటిలో 15 గ్రాములు మెడ చైను, శీమా భాను ఇంటిలో 15 గ్రాముల రెండు జతలు కమ్మలు, గుండార్లపల్లి గ్రామానికి చెందిన నవీన్ ఇంటిలో 16 గ్రాములు చైను దొంగలించినట్లు తెలిపారు. అతనిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 47 గ్రాముల బంగారు ఆభరణాలను, రూ.18వేలు నగదును రికవరీ చేశామన్నారు. ఇంకొకరు పరారీలో ఉన్నారని త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి తోడ్పడండి

- మంత్రి అచ్చం నాయుడుని కోరిన మార్కెట్ యార్డ్ చైర్మన్ పోల శివప్రసాద్.

**కొత్తచెరువు నవంబర్ 30 ప్రభాతవార్త.**



మంత్రి అచ్చం నాయుడు తో కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్

విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు నీ మర్యాదపూర్వకంగా కలిసిన పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ఈ సందర్భంగా మంత్రికి మార్కెట్ యార్డ్ లో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు వాటిలో ఇటీవల జరిగిన మార్కెట్ కమిటీ సమావేశంలో మార్కెట్ అభివృద్ధి పనుల పై తీసుకున్న నిర్ణయాలను వివరించి రిజల్యూషన్ పత్రాలను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీలైనంత త్వరగా మార్కెటింగ్ కమిషనర్ గారితో అనుమతులు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వంలో మార్కెట్ కమిటీ లు నిర్వీర్యం చేశారని వాటిని రైతులు అనుసంధాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీలను బల పరచ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముత్యాల కరుణాకర్ నాగభూషణ తదితరులు పాల్గొన్నారు

## మంత్రిని కలిసిన యాదవ సంఘం నాయకులు



మంత్రితో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

**సోమందేపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త**

మండలంలోని శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంగం నాయకులు ఆదివారం విజయవాడ మంత్రి కార్యాలయంలో బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పలు విషయాలపై చర్చించడం శ్రీ కృష్ణుడి గుడి నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులతో అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు తెలిసింది తమ వంతుగా అన్ని రకాలగా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి సవిత భరోసా కల్పించారు అదేవిధంగా గోపాల్ యాదవ్ ,మైలారి యాదవ్ తో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి బలోపేతానికి తమ వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తాము కూడా అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందిస్తామని ఆమె తెలియజేయడం జరిగింది అదేవిధంగా అమర్నాథ్ యాదవ్ ,మాట్లాడుతూ మండలంలో రాజకీయంగా కొన్ని విషయాలలో కొంతమంది నుండి కొంతమందికి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అందుకోసం తమరు కలగజేసుకొని ప్రతి ఒక్కరికి పార్టీలో సుమచ్చితస్థానం కల్పించాలని భేద అభిప్రాయం లేకుండా పార్టీ అభివృద్ధికి బలోపేతానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రతి ఒక్కరిని గుర్తించాలని కోరారు పార్టీ అభివృద్ధి లక్ష్యంగా బలోపితమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని మంత్రి సూచించారు ఈ సందర్భంగా యాదవ సంఘం మండల అధ్యక్షులు జి మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అమర్నాథ్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, యూత్ అధ్యక్షులు మైలార్ యాదవ్, రాజగోపాల్ యాదవ్, రామచంద్ర ఉన్నారు.

## మాల మహానాడు నూతన తాలూకా తాత్కాలిక అధ్యక్షుడిగా న్యాయవాది కృష్ణమూర్తి



నూతన తాత్కాలిక అధ్యక్షుడు దృశ్యం

**అమరాపురం నవంబర్ 30 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గ మాల మహానాడు తాలూకా కమిటీతాత్కాలిక నూతన అధ్యక్షుడిగా అమరాపురం మండలం హేమావతి గ్రామానికి చెందిన న్యాయవాది జి కృష్ణమూర్తిని ఐదు మండలాల మాల మహానాడు తాలూకా సభ్యులు కలిసి చర్చించి ఏకగ్రీవంగాఎంపిక చేసుకున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని హేమావతి గ్రామంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తాత్కాలిక తాలూకా కమిటీ మాల మహానాడు సంఘ అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన తాత్కాలిక అధ్యక్షుడు మాట్లాడుతూ మాలల సమస్యల కోసం ఎల్లవేళలా పోరాటం చేయడంతో పాటు మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. మడకశిర కె సోమ కుమార్, రొల్ల చుక్కన్న, గుడిబండ ఎం ఆర్ మూర్తి, జమ్ములబండ దినేష్, ఆగలిసప్ప పుట్ట నరసప్ప, అమరాపురం కె ఈ జయరామప్ప, కాచికుంట వెంకటేష్, ఆర్ తిప్పే స్వామి, పులి కుంట మల్లికార్జున, వీరపసముద్రం ఎం నరసింహమూర్తి, ఊదుగూరు రాజశేఖర్, ఎన్ వి అశోక్, మాజీ ఎంపిటిసినిద్ర గట్ట నరసింహమూర్తి,, మలయనూరు గ్రామపంచాయతీ ఉపాధ్యక్షులు ఎంవి లక్ష్మీపతి, మడకశిర సోమన్న మరియు ఐదు మండలాల మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యంలో పాల్గొన్న కన్వీనర్

**రొళ్ల నవంబర్ 30 ప్రభాతవార్త:**



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న రాష్ట్ర కన్వీనర్

మండలంలో జరిగిన శుభ కార్యక్రమాలకు రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప హాజరయ్యారు. మండలంలోని వన్నప్పపాళ్యం గ్రామానికీ చెందిన జూనియర్ న్యాయవాది శ్రీనివాస్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అగ్రహారం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మహేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి రవి,రుద్రకుమార్ పాల్గొన్నారు.

## దొమ్మర కులం పేరును దొరవంశంగా మార్పుపై హర్షం

**రొళ్ల నవంబర్30 ప్రభాతవార్త**

రాష్ట్రంలో దొమ్మర్త కులం పేరును దొర వంశ్గా ప్రభుత్వం మార్చింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఎస్. సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెనుకబడిన కులాల జాబితాలో గ్రూప్ ఖిఎఖిలోని గ్రూప్ నంబర్ 7లో ఉన్న దొమ్మర కులాన్ని ఇకపై దొర వం శగా మాత్రమే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఆదివారం రోళ్ల మండల టిడిపి యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,ఐటీ శాఖ యువ మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కు ధన్యవాదాలు తెలిపారు. నేడు మండలంలో దొమ్మర కులస్తుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికు డిప్యూటీ సీఎంకు పాలాభిషేకం చేయనున్నట్లు వెంకటేష్ తెలిపారు.

## క్రీడల్లో ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలి...!

- ఏ రంగంలో అయినా క్రమశిక్షణ చాలా అవసరం



బహుమతులు ప్రధానం చేస్తున్న పరిటాలశ్రీరామ్ చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామం నందు గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి అండర్ 14, 19 బాల బాలికల 69వ అంతర్ జిల్లా జూడో ఛాంపియన్ షిప్ 2025 2026 పోటీలు ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర నాయకుడు చిలకం మధుసూదనరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 13ఉమ్మడి జిల్లాలకు చెందిన వారు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 600 మందికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా టీషర్టు అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏ రంగంలో అయినా సరే క్రమశిక్షణ చాలా ముఖ్యమని క్రీడల్లో మీ ప్రోత్సాహానికి సహకరించిన తల్లిదండ్రులకు మీ కోచ్ లను ఈ ఇరువురిని ఎప్పటికీ మరవకూడదని ఆయన విద్యార్థులకు గుర్తు చేశారు. క్రీడలకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం అందిస్తోందని.. క్రీడల ద్వారా పట్టుదల క్రమశిక్షణ తో పాటు ఆరోగ్యం పెంపొందుతాయి అన్నారు. ఒకప్పుడు తాను కూడా కరాటేలో రాణించేవాడినని అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా పోటీల్లో పాల్గొనలేకపోయానన్నారు గెలుపోటములను సమానంగా స్వీకరించే వారే నిజమైన క్రీడా స్ఫూర్తి ప్రదర్శించిన వారవుతారని.. పరిటాల శ్రీరామ్ అన్నారు. క్రీడా కార్యక్రమము ఉద్దేశించి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. గెలుపన్నది ఇక్కడ ముఖ్యం కాదని పోటీల్లో.. ఎంతవరకు మనం ప్రదర్శన అనేది ప్రధానమని అభిప్రాయపడ్డారు. ఈ పోటీలు నిర్వహించిన వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఈ పోటీల్లో గెలుపొందిన వారికి పరిటాల శ్రీరామ్ మధుసూదన్ రెడ్డిలు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిగిచెర్ల ఓబిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, రాఘవరెడ్డి, క్రీడ కోచ్‌లు పాల్గొన్నారు.

## దేశానికి,రాష్ట్రానికి బీజేపీ శనిలా దాపురించింది

- రాష్ట్రంలో టీడీపీ, వైసీపీ పార్టీలు రాహుకేతువుల దాపురించాయి
- రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా పంగనామాలు




సమావేశంలో మాట్లాడుతున్న కర్నాటక ఎమ్మెల్యే అజయ్ సింగ్

**ధర్మవరంటౌన్, నవంబరు 30 ప్రభాతవార్త**

దేశానికి, రాష్ట్రానికి బీజేపీ శనిలా దాపురించిందని కర్నాటక ఎమ్మెల్యే అజయ్ సింగ్, ఏపీసీసీ పరిశీలకులు తులసిరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రణవ్ పంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నరేశ్ యనమల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులు, కర్నాటక ఎమ్మెల్యే అజయ్ సింగ్, ఏపీసీసీ పరిశీలకులు, మాజీ రాజ్యసభసభ్యులు తులసిరెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మలు ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అజయ్ సింగ్, తులసిరెడ్డిలు మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం దేశాన్ని అన్ని విదాల భ్రష్టు పట్టించిందన్నారు. దేశాన్ని అప్పులపాలు చేసి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ కు సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాయలసీమ, ఉత్తరాంధ్రలకు బుందేలండ్ తరహా ప్రత్యేక అభివృద్ధిద ప్యాకేజీ నిదులు ఇవ్వకుండా కడపజిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ కర్మాగారానిన ఏర్పాటుచేయకుండా పోలవరాన్ని పూర్తేచేయకుండా రాజదానికి నిధులు ఇవ్వకుండా మోదీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, అటవిక, అవినీతి, మద్య, గంజాయి ఆంధ్రప్రదేశ్ గా తయారుచేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈనెల 17నెలల కాలంలో 222 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిం దీని విమర్శించారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల రుపాయిల అదనపు భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇన్వతుల్లా, ధర్మవరం నియోజకవర్గ సయన్వయకర్త నరేశమనమలు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు రంగన అశ్వర్థనారాయణ, పుట్టపర్తి నియోజకవర్గ సమన్వకర్త మధుసూదన్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త కిప్పాయితుల్లా, నాయకులు కాలీమ్, మునాఫ్, షమిపుల్లా, దౌల, ఫారూఖ్, షబ్బీర్, సాయి, జాఫర్, తాహీర్ పాల్గొన్నారు.

## జానపద గాయినికి బెస్ట్ సింగర్ అవార్డు

**ధర్మవరంటౌన్ నవంబరు 30 ప్రభాతవార్త**



అవార్డు అందుకుంటున్న జానపద గాయని సోమిశెట్టి సరళ

ధర్మవరం పట్టణానికి చెందిన జానపద గాయిని సోమిశెట్టి సరళకు జయసిందూర్ బెస్ట్ సింగర్ అవార్డు అందుకుంది. ఆదివారం మదన పల్లెలో శ్రీదేవి గార్డెన్స్లో జరిగిన వేడుకల్లో జయసిందూర్ ఎంటర్టైన్మెంట్ సంస్థ 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కళాకారులు, రచయితలు, గాయకుల ప్రతిభను గుర్తిస్తూ పురస్కారాలు అందించారు. ధర్మవరం పట్టణానికి చెందిన జానపద గాయని సోమిశెట్టి సరళ కోడిబాయే లచ్చుమ్మ పాటను పాడి అందరిని ఆకట్టుకుంది. ఆమెకు ప్రముఖ గాయకులు శ్రీరాము చేతులమీదుగా ఉత్తమ గాయని పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జయసిందూర్ అధినేత రాజేశ్వరరావు దంపతులు, గాయకులు శ్రీరాము చేతులమీదుగా ఉత్తమ సింగర్గా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## ఘనంగా కామేశ్వరరావు వర్ధంతి వేడుకలు



కామేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

**గుంతకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త**

విద్యుత్ ఉద్యోగుల జీతభత్యాల కోసం ఆత్మార్పణ చేసుకున్న అమరజీవి ఎస్.ఎ.ఎస్. కామేశ్వరరావు 52వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో ఏడిఈ నాగేంద్ర, ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏడిఈ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కామేశ్వరరావు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. కార్మికులను ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని కొనియాడారు. కార్మికులు, ఉద్యోగుల మనసుల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి1, డి2, రూరల్ ఏఈలు ప్రసన్నకుమార్, రఘునాథ్, అబ్దుల్‌మన్నన్, ఏఏఒ యుగంధర్, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎస్ బిల్డర్స్ మరియు డెవలపర్స్ ఆఫీస్ ప్రారంభం



ఆఫీస్ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ.

**అనంతపురం రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ డీమార్ట్ సమీప మున ఆర్ ఎస్ బిల్డర్స్ మరియు డెవలపర్స్ కార్యాలయమును ప్రారంభించి చైర్మన్లు రఫీ మరియు షాహినా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్బీ. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతపురంలో తక్కువ ధరకే వెంచర్లు వేసి ఫ్లాట్లు తక్కువ ధరకే అందించబోతున్నారని చైర్మన్‌లకు అభినందించారు ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి మరియు వెంకట్రాముడు,అక్కమ్మ ,నాగమణి, ఆర్పి పాల్గొన్నారు.

## రెవరెండ్ యేసుదాసును సన్మానించిన చిన్న కృష్ణ

**గుమ్మఘట్ట నవంబర్ 30 ప్రభాతవార్త**



రెవరెండ్ యేసుదాసు ను సన్మానిస్తున్న బిటిపి చిన్న కృష్ణ

షాలేము ప్రార్థన మందిరము ఐదవ వార్షికోత్సవ మరియు సెమీ క్రిస్మస్ శుభ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని ఎస్ కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ పాల్గొని ముఖ్య ప్రసంగికులుగా విజయవాడ నుంచి వచ్చిన రెవరెండ్ ఏసుదాసు మరియు విశాఖపట్నం నుంచి వచ్చిన దైవజనులు ప్రసాద్ కుమార్ ను బిటిపి చిన్న కృష్ణ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు అదేవిధంగా వచ్చిన ప్రజలందరికీ సినీ క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు షాలేము ప్రార్థన మందిరము ఐదో వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## ఐటిఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**గుంతకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త**



కళాశాలను సందర్శిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పట్టణ శివారులోని ఆలూరు రోడ్డులో అడవిని తలపించే ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎస్వి రాజ మాత ఐటిఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా రేకుల షెడ్లలో కళాశాల నిర్వహిస్తున్నారన్నారు. కళాశాలలో తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. అధికారులు స్పందించి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్న, సంజు, జయరాజ్ పాల్గొన్నారు.

## ప్రముఖ స్వీట్ స్టాల్ వ్యాపారి దస్తగిరి భార్య మృతి

**గోరంట్ల, నవంబర్ 30 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న నాయకులు

గోరంట్ల పట్టణానికి చెందిన ప్రముఖ స్వీట్ స్టాల్ వ్యాపారి కీ॥శే॥బాబయ్య పెద్ద కుమారుడు దస్తగిరి భార్య జమీళభాను ఆదివారం అనారోగ్య కారణంతో మృతి చెందారు. రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవితమ్మ ఆదేశాల మేరకు వారి తరపున మంత్రి సోదరుడు కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ కురుబ శ్రీనివాసులు దస్తగిరి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## తన భార్య కనిపించలేదని భర్త పిర్యాదు

**ధర్మవరంటౌన్, నవంబరు 30 ప్రభాతవార్త**



సంధ్యబాయి (ఫైల్ఫోటో)

నా భార్య కనిపించలేదని భర్త వడిత్యగణేశ్ నాయక్ పిర్యాదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని శారదనగర్ కు చెందిన వడిత్యగణేశ్ నాయక్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు 7 సంవత్సరాల క్రితం బుక్కపట్నం మండలం రాశింపల్లి గ్రామానికి చెందిన సంధ్యబాయితో వివాహమైంది. అయితే వీరికి సంతానంలేదు. ఈ విషయంలో భార్య, భర్తమధ్య మనస్పర్థలు ఉండేవి. గత కొంతకాలం నుండి సంధ్యబాయి ఎవరితో ఫోన్లో ఎక్కువగా మాట్లాడటంతో అది గమనించి భర్త మందలించాడు. ఈ క్రమంలో ఈనెల 27న తిరిగి మరలా సంధ్యబాయి ఫోన్లో మాట్లాడుతుండంతో అది చూసి దండించి పనిమీద బయటకు వెళ్లాడు. అయితే తిరిగి మద్యాహ్నం ఇంటికి రావడంతో ఆమె ఇంటిలో కనిపించలేదు. దీంతో సంధ్యబాయి కోసం బంధువులు, తెలిసినవాళ్ల వద్ద వెతికిన కనిపించలేదు. దీంతో ఆదివారం సంధ్యబాయి కనిపించలేదని టూటౌన్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఆయన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు సీఐ తెలిపారు.

## వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి



వివాహ వేడుకల్లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

**బళ్లారి నవంబర్ 30 ప్రభాతవార్త**

ఆదివారం బుడ్డేపల్లి గ్రామ వాస్తవ్యులు, కొమరస్వామి గారి కూతురు కే.చరణ్య వెడ్స్ శశి ప్రీతంల వివాహ రిసెప్షన్ కు బళ్లారి పట్టణం అల్లం భవన్ కల్యాణమండపం నందు వైఎస్ఆర్సిపి రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పాల్గొని నూతన వదువరులను పెద్దల సమక్షంలో ఒక్కటి కాబోతున్న మీ దాంపత్య జీవితం ఎలాంటి మనస్పర్థలు లేకుండా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆశీర్వదించిన వారిలో పలువురు సర్పంచులు, మండల నాయకులు ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అనుబంధ విభగాల అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

03ATP30_03ATP30.qxd 30-11-2025 PM 11:47 Page 1



## నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీలో ఎమ్మెల్యే



ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ (ఫైల్‌ఫోటో)

నంబులపూలకుంట, నవంబర్ 30 ప్రభాతవార్త
ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సోమవారం ఉదయం 09:00గ ంటలకు ఎన్‌పి కుంట మండలం ధనియన్ చెరువు గ్రామం, గోవిందరాజులు పల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సమాచారం అందించారు. అనంతరం గ్రామంలో ఆర్ఓ ప్లాంట్, 10 గంటలకు ధనియన్ చెరువులో అంగన్వాడీ భవనమును ప్రారంభించనున్నట్లు తెలిపారు. కావున పై కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జీలు, అన్ని అనుబంధ సంఘాల తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బీజేపీ, కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వాహన దారులకు వైద్య పరీక్షలు



వాహన దారులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కదిరి, నవంబర్ 30 ప్రభాతవార్త
రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి ఆధ్వర్యంలో విజన్ ప ్లస్‌కంటి ఆసుపత్రి సహకారంతో ఆదివారం పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల ఆవరణంలో వాహన దారులకు ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎంవిఐ డిఎస్ ఎం.వరప్రసాద్, ఎఎంవిఐ రాజేష్‌లు హాజర య్యారు. ఈ సందర్భంగా మోటర్ వాహనాల అధికారి వరప్రసాద్ మాటా ్లడుతూ.. వాహన డ్రైవర్లు కంటి పరీక్షలను చేయించుకోవడంతో ఆరోగ్యంగా ఉంటారని, డ్రైవింగ్ సమయంలో ఆరోగ్యంతోపాటు కంటి చూపు కూడా మెరుగ్గా ఉంటేనే ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా డ్రైవింగ్ చేసే అవకాశం ఉంటుందన్నారు. దీంతో గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకుం టారన్నారు. ఈ కార్యక్రమంలో విజన్‌ప్లస్ ఆసుపత్రి వైద్యులు మాధవరెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు అనిల్ కుమార్‌రెడ్డి, డాక్టర్ మధన్‌కుమార్, కిషోర్ కుమార్‌రెడ్డి, నామారఘు, స్థానిక లారీ, ఆటో ఎల్‌జిజి అసోషియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ని మార్చాలంటూ.. -పరిశీలకుని వాహనాన్ని అడ్డుకున్న కార్యకర్తలు



పరిశీలకులను అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

కదిరి, నవంబర్ 30 ప్రభాతవార్త
కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ షాన్‌వాజ్‌ను మార్చాలని ఆదివారం కదిరిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన డానికి వచ్చిన ఏఐసిసి అబ్జర్వర్ అజయ్‌సింగ్ వాహనాన్ని స్థానిక అంబేద్కర్ కూడ లిలో అడ్డుకన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ పిఎస్ అహ్మద్ హుస్సేన్, చిలమత్తూరు మోహన్ గాంధీ, నచ్చు బాలకృష్ణ యాద వ్‌లు మాట్లాడుతూ.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కొనసాగు తున్న షాన్‌వాజ్ పార్టీ కార్యక్రమాలు ఏవిజరిగినా తమకు సమాచారం ఇవ్వకుండా ఇప్పటి వరకు కదిరిలో ఎలాంటి సభలు,సమావేశాలు జరిపిన దాఖలాలు లేవని నాయకుని దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ని మార్చి పార్టీ బలోపేతంకు కృషి చేసేవారిని నియమించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ పాఠశాల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తాం -జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్‌రెడ్డి



రవీందర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డిలకు స్వామి వారి చిత్రపటాలను అందిస్తున్న దృశ్యం

కదిరి, నవంబర్ 30 ప్రభాతవార్త
సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషజ చేస్తామని సత్యసా యి జిల్లా అధ్యక్షులు పాలవల అనిల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీషిర్డిసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో మొదటి సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డు అందుకున్న ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు పాలవల అనిల్‌కు మార్‌రెడ్డికి, సిఆర్ఓ కోటిరెడ్డి రవిచంద్రారెడ్డికి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లాప్రధాన కార్యదర్శి సాయిగీత, ఉపాధ్యక్షులు వనజ వాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, విశ్వేశ్వర్‌రెడ్డి, సలీమ్‌బాషా, సురేష్‌కుమార్, శంకర్‌రెడ్డి, ఆలీం బాషా, డివిజన్‌లోని ప్రైవేట్ పాఠశాలల యజమానులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి విన్నవించిన సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్



మాజీ మంత్రి పల్లె కు వినతి పత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 30, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇనగలూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 3802 లో 1.80 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టా తోపా టు ఇల్లు నిర్మించి ఇవ్వాలని పుట్టపర్తి టిడిపి బాధ్యులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఆదివారం అనంతపురంలోని పల్లె నివాసంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ని కలిసి సదరు కాలనీలో ఇల్లు లేని నిరుపేదలు గత ఐదు సంవత్స రాలుగా గుడిసెలు వేసుకుని కాపురం ఉంటున్నామన్నారు. గతంలో మీరు రెవెన్యూ అధికారుల తో కలిసి పలుమార్లు కాలనీని సందర్శించి అర్హులైన పేదలకు మూడు సెంట్లు స్థలం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ మేరకు ఇంటి నివేశ స్థల ధ్రువీకర ణ పత్రము తోపాటు ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ ద్వారా ఇంటిని నిర్మించి ఇవ్వాలని విన్నవించారు. మండల కార్యదర్శి చలపతి నాయుడు, సుధాకర్, రవికుమార్, రామచంద్ర, మహిళా నాయకురాలు రత్నబాయి పల్లె ను కలిశారు.

## సైబర్ నేరాలలో చిక్కకుండా ఉండాలంటే అవగాహన



నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 30 ప్రభాతవా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో స్థానిక చైతన్య పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించిన అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు. సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ,, మహిళా చట్టాలు, గంజాయి తదితర అంశాలపై అవగాహన చేసిన నాల్గవ పట్టణ సి.ఐ. విద్యార్థులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, శక్తియాప్ ప్రయోజనాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను సరైన మార్గంలో ఉపయోగించకపోవడం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, గంజాయి వినియోగం వల్ల ఆరోగ్యానికి మరియు భవిష్యత్తుకు కలిగే నష్టాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, మరియు పోక్సో చట్టాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అత్యవసర సేవల కోసం డయల్ 100/ 112 సేవలను వినియోగించే విధానాన్ని వివరించి, ఈ సదస్సుల ద్వారా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

# బంజారాల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

### ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రీ నాయక్ ఏఐబిఎస్‌స్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులు



సంఘీభావం తెలుపుతున్న నూతన కమిటీ సభ్యులు

అనంతపురం వైద్యం నవంబర్ 30 ప్రభాతవార్త
బంజారాల హక్కుల సాధనకు సమస్యల పరిష్కారా2కి ఐక్యంగా ఉండి పోరాడుదామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబిఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్.చక్రే నాయక్, జాటోత్ రాంబాబు నాయక్ అన్నారు. ఏఐబిఎస్ఎస్ అనంతపురం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్స వ సభ సాయి నగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పిటిసి వద్ద నుంచి 2బైక్ ర్యాలీ ప్రారంభించి టవర్‌క్లాక్ సర్కిల్ మీదుగా సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బి.గోపాల్ నాయక్ ఆహ్వానితులుగా, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు బి. బాలాజీ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్స వ కార్యక్రమానికి ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రే నాయక్, రాంబాబు నాయక్, రాష్ట్ర కోశాధికారి శ్రీరాములు నాయక్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు సి.అశ్వర్థ నాయక్, ఎస్‌సి.బాలానాయక్, పి.రంగ్లా నాయక్, డి.ఠాగూర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేగావత్ రవీంద్ర నాయక్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్ష2రాలు బి.సుగుణమ్మ బాయి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్ష2లు బి.చక్రే నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న బంజారాల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. ఇప్పటికే రోడ్లు, నీటి సౌకర్యం, బస్ సౌకర్యం, సెల్ టవర్ సౌకర్యం, ఆసుపత్రి సేవలు అందని తండాలు ఉన్నాయని తెలిపారు. సచివాలయాలు వచ్చిన తండాలకు కూడా సౌకర్యాలు లేని దుస్థితి నెలకొందన్నారు. రాజకీయంగా బంజారాలకు అవకాశాలు కల్పించడంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకే విధంగా ఉన్నాయని తెలిపారు. బంజారాల కు టిటిడి బోర్డ్ నామినెటెడ్ పదవుల్లో స్థానం ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఇలా మాకంటూ ప్రాధాన్యత ఇవ్వడంలో పాలక ులు జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఒక పార్టీని ప్రభుత్వాన్ని పొగడటం, మరొక పార్టీని, ప్రభుత్వాన్ని తిట్టడం కోసం తాము మాట్లాడటం లేదన్నారు. బంజారాల అభివృద్ధి, సంక్షేమం కోసం హక్కుల సాధన కోసం పాలకులను విన్నవిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తమకు అపాయింట్‌మెంట్ ఇస్తే సమస్యలపై ప్రాతినిధ్యం వహిస్తామన్నారు. జిల్లా నూతన కమిటి ఎన్నుకున్నామని తదనంతరం మండల, గ్రామీణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బంజారాలంతా ఐక్యంగా పోరాట కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఏఐబిఎస్ఎస్ అనంతపురం జిల్లా నూతన కమిటి ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులుగా బి.బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దెగావత్.రవీంద్ర నాయక్, గౌరవాధ్యక్షులు శ్రీరాములు నాయక్, జిల్లా కోశాధికారి బి.నారాయణనాయక్, జిల్లా గౌరవ సలహాదారులు సి.అశ్వర్థనాయక్, ఎస్‌సి.బాలా నాయక్, డి.ఠాగూర్ నాయక్, బాబు నాయక్, జిల్లా కోఆర్డినేటర్ రంగ్లా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులుగా గోపాల్ నాయక్, కె.అశోక్ నాయక్, సూర్య నాయక్, తారా చంద్ర నాయక్, నాగరాజు, రవి నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ నాయక్, తిరుపాల్ నాయక్, మహిళా విభాగం అధ్యక్ష2రాలు శివమ్మ బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మాబాయి, జాయింట్ సెక్రటరీ కాంతమ్మ బాయి, జాయింట్ సెక్రటరీ రాములు నాయక్, తిప్పయ్య నాయక్, గోపాల్, పబ్లిసిటీ ఇన్‌చార్జి ఎం. బన్సీలాల్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ ఆంజనేయులు నాయక్, యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి వెంకట నాయక్, వర్గింగ్ ప్రెసిడెంట్ పరమేష్ నాయక్, 55 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఆప్టా నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త
ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర కార్యవర్గ సమావేశం మచిలీప ట్నం పట్టణములో సన్ స్టార్ స్కూ ల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్న ఏజీఎస్ గణపతి రావు పదవి విరమణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. అదే విధంగా నూతన రాష్ట్ర కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కర్నూలు పట్టణానికి చెందిన కాకి ప్రకాష్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మచిలీ పట్టణానికి చెందిన మెహదీ అన్ని జిల్లాల కార్య వర్గ సభ్యులు కలసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా ఎస్జీటీలను ప్రమోషన్ ద్వారా నియమించి వలనని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుకు కల్పించాలని టెట్ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మిన హాయింపు ఇవ్వాలని కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.గోపాల్ రెడ్డి, కె.వెంకటరత్నం, ఆర్థిక కార్యదర్శి బిఏ శంకర్ మూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చట్టాలుహక్కులపై అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి

డి.హిరెహాళ్ నవంబరు 30 ప్రభాతవార్త చట్టాలు, పౌర హక్కుల గురించి క్షుణ్ణంగా తెలుసుకునప్పుడే జీవన ప్రమాణంలో అన్ని రంగాలందు అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందని ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం డి.హిరెహాళ్ మండలం ఎం.హనుమాపురం గ్రామంలో ఎస్.ఐ. తన సిబ్బందితో కలిసి సివిల్ రైట్స్ పై అవగాహన సదస్సు నిర్వహించి చట్టాలు, పౌర హక్కులపై వివరించారు. ఈ అవగాహన సదస్సులో రోడ్డు ప్రమాదాలు, ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు తో చోటుచేసుకుని అనర్థాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు తదితర చట్టాల గురించి వివరించారు. చట్టాలను ఉల్లంఘించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

తల్లిదండ్రులు బాల బాలికలన్న తేడా చూపకుండా అందరికీ విద్యా నేర్పించాల్సిన అవసరం ఉందని మీ పిల్లలను విధిగా పాఠశాలలకు పంపాలని ఎస్సై తెలిపారు. మీ పిల్లలు ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత స్థాయి అధిరోహిస్తే అది దేశాభివృద్ధికి దోహదపడుతుందని మీ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎస్.ఐ. తెలిపారు. విద్యతోనే చట్టాలు, హక్కులను సులువుగా తెలుసుకుని తమ జీవితాలను చక్కగా మలుసుకుంటారని ఆ అవకాశం కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్న ఈ విషయాలు తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని ఎస్.ఐ. సూచించారు.

## నేడు పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

అమడగూరు, నవంబర్ 30 ప్రభాతవార్త
అమడగూరు మండలంలో సోమవారం నిర్వహించనున్న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పాల్గొననున్నట్లు మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆమడగూరు మండలం మహమ్మదాబాద్‌లో ఉదయం 7.30 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథ్‌రెడ్డి చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా కసముద్రం, అమడగూరు, చినగానిపల్లి, చీకిరేవులపల్లిలో లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పిఆర్ఓ ఎద్దుల సంతోష్‌రెడ్డి కోరారు.

## బాలికల హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

తాడిపత్రిటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త
బాలికల హక్కులను సద్విని యోగం చేసుకోవాలని ఐసిడిఎస్ తాడిపత్రి ప్రాజెక్టు సిడిపిఓ ఎస్.సాజిదాబేగం పేర్కొన్నారు. జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారిని ఆదేశాల మేరకు తాడ పత్రి ప్రాజెక్టు సిడిపిఓ ఎస్.సాజిదాబేగం ఆధ్వర్యంలో శ్రీనివాసపురంలోని కెజిబివి బాలికల హైస్కూల్‌లోని విద్యార్థినిలకు బేటి బచావో బేటి పడావోపై అవగాహన కల్పించారు. బాలికలకు హక్కుల గురించి తెలియజేస్తూ హక్కు లను సద్వినియోగం చేసుకోవాలని బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, చట్టాల గురించి, పాఠశాల విద్యార్థుల డ్రాప్ అవుట్, మరియు మహిళల భద్రత కొరకు హెల్ప్ లైన్ నెంబర్ల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఫోక్సో చట్టం, శిక్షల గురించి వివరించడం జరిగింది. అలాగే సమాజంలో మహిళ లపై జరుగుతున్న దాడులు హింస గురించి కూడా తెలియజేస్తూ ఉమెన్ హెల్ప్ లైన్ 181 మహిళల చట్టాల గురించి, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఒకవేళ సమస్యలు వస్తే సఖీ సెంటర్ గురించి కూడా తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు బాల్య వివాహ నిర్మూలన, చట్టాలు, తదితర అంశాలపై వ్యాసరచన పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉమాదేవి, రామలక్ష్మి, కెజిబివి ఎస్ఓ పద్మావతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సయ్యద్ మిస్కె న్యూల్‌హుక్, ఓఎస్‌సి సెంటర్ అడ్మిన్ శాంతామణి, ఓఎస్‌సి పారామెడికల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ సురేష్‌కుమార్, డిసిపియు కౌన్సిలర్ సంధ్య, విద్యాలయం సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్లు అందజేత



ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్లను అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలోని ఆర్‌పిజి పాఠశాలలో ఆయాగా పనిచేస్తూ అకాల మరణం పొందిన అయేషా పిల్లలకు శనివారం ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను అందచేశారు. ఈ సందర్భంగా పట్టణంలో పనిచేసే పురపాలక సంఘం ఉపాధ్యాయులు, ఆర్‌పిజి పాఠశాల తల్లిదండ్రులు మరి కొంతమంది దాతల సహాయంతో 2.06 లక్షల రూపాయలు సేకరించారు. ఇందులో భాగంగా 2 లక్షలు విలువ చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లతో పాటు 6 వేల రూపాయల నగదును వారి సంరక్షకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వై.నాగరాజు, రామగోవిందరెడ్డి, వార్డు కౌన్సిలర్ హుస్సేన్‌బాషా, ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్.రఘురామిరెడ్డి, పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే.ఆదిశేఖర్‌రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు బి.రామాంజి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేదిక్ మ్యాథ్స్‌లో విజన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ




ప్రతిభ చూపిన విద్యార్థులు

యాడికి, నవంబర్ 30 ప్రభాతవార్త
అనంతపురంలో జరిగిన రాయలసీమ జోన్ వేదిక్ మ్యాథ్స్ పోటీలలో యాడికి పట్టణానికి చెందిన విజన్ స్కూల్ విద్యా ర్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఇందులో భాగంగా జూనియర్ విభాగంలో జోనల్ ఫస్ట్ ర్యాంకును చింతా మోక్షిత్ సాధించారు. అలాగే సీనియర్ విభాగంలో జోనల్ మొదటి ర్యాంక్‌ను వెలిగండ్ల భవ్యశ్రీ, రెండవ ర్యాంకును పేరం ఉమామహేశ్వరి సాధించడం జరిగింది. మొత్తం 58 పాఠశాలలకు చెందిన 1,280 విద్యార్థుల్లో 8 మందిని ఎంపిక చేస్తే అందులో ముగ్గురు విద్యా ర్థులు విజన్ విద్యార్థులే ఉండడం గర్వించదగ్గ విషయమని వీరిని విశ్వం ఎడ్యుటెక్ సంస్థ వారు ప్రత్యేక బహుమతులతో అభినందించడం జరిగింది. ర్యాంకులను సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు అనిల్‌ను విజన్ కరస్పాండంట్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

## పెద్దవడుగూరులో సివిల్ రైట్స్ డే



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఆంజనేయులు

పెద్దవడుగూరు, నవంబర్ 30 ప్రభాతవార్త
పెద్దవడుగూరు మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో ఆదివారం సివిల్ రైట్స్ డేను ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి కాలనీలో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవ డం జరిగింది. అదేవిధంగా వారికి పౌర హక్కులు, ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్ గురించి ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రజకులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి కృషి

తాడిపత్రిటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త
రజకులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తున్నామని రజక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్లు రామాంజనేయులు, సతీష్‌కుమార్‌లు పేర్కొన్నారు. విజయవాడ తన్మై ఇన్ గ్రాండ్‌లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉద్యోగ సంఘం నాయకుల సమావేశానికి రజక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి, డైరెక్టర్లు రామాంజనేయులు, సతీష్‌కుమార్ హాజరయ్యారు.

ఈ సమావేశంలో వారు మాట్లా డుతూ రజక వృత్తిదారులకు, రజక మహిళలకు రజక యువతి యువకులకు రజక ఉద్యోగ సంఘ పెద్దలు చేయూతనిచ్చి రజక వృత్తిదా రులకు నిరుపేద రజక కుటుంబాలకు వారి పిల్లల ఉన్నతమైనవిద్య వైద్యం అందించే దిశగా రజకులకు ఎడ్యుకేటెడ్ దిశగా తీసుకెళ్లడానికి రజక కుటుంబాలను రజక ఉద్యోగ సంఘ పెద్దలు కొంతమందిని దత్తత తీసుకొని రజకులను చైతన్య వంతులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలియచేశారు.

## వివాహ రీసెప్షన్ లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి



వివాహ రీసెప్షన్ లో మెట్టు గోవిందరెడ్డి

.బళ్లారి నవంబర్ 30 ప్రభాతవార్త:
ఆదివారం బుడ్డేపల్లి గ్రామ వాస్తవ్యులు, కొమరస్వామి గారి కూతురు కే.చరణ్య వెడ్స్ శశి ప్రీతంల వివాహ రీసెప్షన్ కు బళ్లారి పట్టణం అల్లం భవన్ కల్యాణమండపం నందు వైఎస్ఆర్సిపి రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పాల్గొని నూతన వదువరులను పెద్దల సమక్షంలో ఒక్కటి కాబోతున్న మీ దాంపత్య జీవితం ఎలాంటి మనస్పర్థలు లేకుండా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆశీర్వదించిన వారిలో పలువురు సర్పంచులు, మండల నాయకులు ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అనుబంధ విభగాల అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో ఓ యువతి కిడ్నాప్ కలకలం

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం నగరంలో ఆదివారం ఒక యువతి కిడ్నాప్ కలకలం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం నగరంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఒక లాడ్జి సమీపంలో యువతిని ఇద్దరు యువకులు దాడి చేసి కారులో బలవంతంగా తీసుకెలుతుండగా స్థానికులు గమనించి అడ్డుకున్నట్లు సమాచారం. ఈ సంఘటనలో కారులో వచ్చిన వ్యక్తి ఫరార్ అయ్యాడు. అనంతరం స్థానికులు 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు యువతిని విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది.

## ల్యాబ్ టెక్నీషియన్ సభ్యులకు ఇన్సూరెన్స్ పత్రాలు అందజేత



ఇన్సూరెన్న పత్రాలు అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త
తాడిపత్రి మెడికల్ ల్యాబ్స్ అండ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రియతమా గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ల్యాబ్ టెక్నీషియన్ సభ్యులకు ఉచితంగా 10 లక్షల ఇన్సూరెన్స్ పత్రాలు, ఐడికార్డులను ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ థామస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏ.సత్యనారాయణరెడ్డి, సెక్రటరీ ఎస్‌సి మాలిక్, ట్రెజరర్ రాజేంద్రరెడ్డి, సీనియర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించండి

### - ధర లేక ఇబ్బందులు పడుతున్న రైతులు



మొక్కజొన్న నిల్వ వుంచిన దృశ్యం

తనకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త
మొక్కజొన్న పంట సాగుచేసిన రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. మండలంలో మొక్కజొన్న వేసిన రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. మొక్కజొన్నను 1600 నుండి 1700 రూపాయల వరకు దళారులు కొంటుండేవారని ప్రస్తుతం అది కూడా కొనేవాళ్ళు లేరని ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న రైతులను ఆదుకొని గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అంతేకాకుండా మొక్కజొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు వాపోతున్నారు. ఎంతో కష్టపడి పంటలు సాగుచేస్తే పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడం చాలా బాధాకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగదీశ్వర్‌రెడ్డి



: భీమిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త
అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భీమిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డిని ఎంపిక చేశారు. గుంటూరులోని లింగాయపాలెం కొల్లా వెంకయ్య భవనంలో నిర్వహించిన మహాసభలో భీమిరెడ్డి జగదీశ్వరరెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతు హక్కుల కోసం, పంటలకు లాభదాయక ధరల కోసం, భూసంస్కరణల కోసం, వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమాఖ్య పోరాటాలను మరింత బలంగా కొనసాగిస్తామని రాష్ట్రవ్యాప్తంగా జరిగే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు సమాఖ్య ఉద్యమాలు, చర్చలు, వినతిపత్రాలు, నిరసనలు, చట్టబద్ధ కార్యక్రమాలు మరింత వేగవంతం చేయబడతామని ఆయన తెలియచేశారు.

04ATP30_04ATP30.qxd 30-11-2025 PM 11:32 Page 1



## 18వ ఆల్ ఇండియా మహా సభలను జయప్రదం చేయండి !



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

రాప్తాడు, నవంబర్ 30 ప్రభాతవార్త

సిఐటియు ఆధ్వర్యంలో డిసెంబర్ 31వ తేదీ నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్ట ణంలో నిర్వహిస్తున్న సిఐటియు 18వ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేద్దాం అని రాప్తాడు మండల కేంద్రంలో సిఐటి యు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముస్లీల రామాం జనేయులు మాట్లాడుతూ.. సిఐటియు ఆలిండియా 18వ మహాసభలు 2025 డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకూ 5 రోజుల పాటు విశాఖపట్టణంలోని ఆంధ్రా యూనివర్సిటీ, కన్వెన్షన్ సెంటర్ బీచ్ రోడ్డులో జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఆలిండియా మహాసభలకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని, వివిధ దేశాల ట్రేడ్ యూనియన్ నాయకులు ఈ మహాసభలో పాల్గొని సౌహార్ద సందేశం ఇస్తారని తెలిపారు. నిరంతరం ఉద్యోగ, కార్మిక వర్గాల కోసం పని చేస్తున్న సిఐటియు మహాసభలు జయప్రదం కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో వివిధ రూపాల్లో కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు కార్మిక ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బ్రహ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి పోతులయ్య, కదిరప్ప, సుబ్బిరెడ్డి, సిఐటియు నాయకులు లక్ష్మన్న, సుబ్బారావు, నారాయణస్వామి, మల్లేశు, మధు, శివకుమార్, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ, ఎస్టీ కమీషన్ మెంబర్ వెంకటప్పకి మాదిగ ఉద్యోగుల సన్మానం



ఏపీ, ఎస్టీ కమీషన్ మెంబర్ వెంకట ప్పని సన్మానిస్తున్న మాదిగ ఉద్యోగులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

ఏపీ, ఎస్టీ కమీషన్ మెంబర్‌గా నియమితులైన పి.వెంకటప్పకి మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో అనంతపు రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌ స్‌లో ఆదివారం శాలువా కప్పి, పూలమాల వేసి, చిరు జ్ఞాపికను అందించి సన్మానం చేశారు. వెం కటప్పకి ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకి, కూటమి ప్రభుత్వ పెద్దలకు ధన్యవా దములు తెలియజేశారు. ఎంఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, జాతీయ కార్య వర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంత రావు, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేపీ నాగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమా ర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా కోశాధి కారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర, శ్రీనివాసులు, కిష్టప్ప, నగర అధ్య క్షులు మీసాల నాగభూషణ్, ప్రధాన కార్యదర్శి నారా యణ స్వామి, నాయ కులు రామమూర్తి, బాలు, వీరయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంగలకుంటలో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

### - చివరి రోజు యోగా సాధన.. ఆకట్టుకున్న సేవ్ గర్ల్ చైల్డ్ నాటిక




నాటికను ప్రదర్శిస్తున్న వాలెంటీర్లు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం ఎన్ఎస్ఎస్ యూనిట్2 ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన గంగలకుంటలో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. చివరి రోజు ఉదయం ప్రత్యేకంగా యోగా తరగతులు నిర్వహించారు. యోగా మాస్టర్ ఆధ్వర్యంలో వాలంటీర్లు, గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు యోగాసనాలు వేశారు. మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎలా ఉపయోగపడుతుందో మాస్టర్ వివరించారు. మధ్యాహ్నం జరిగిన ముగింపు సభలో వాలంటీర్లు సేవ్ గర్ల్ చైల్డ్ (బాలికలను రక్షించుకుందాం) ఇతివృత్తంతో ప్రదర్శించిన నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఆడపిల్లల పిండాలను చిదిమేయడం నేరమని, బాలికల రక్షణ మనందరి బాధ్యతని వాలంటీర్లు తమ నటన ద్వారా చాటిచెప్పారు. గత 7 రోజులుగా గ్రామంలో జరిగిన ఈ శిబిరం ప్రోగ్రాం ఆఫీసర్ కె.భార్గవి పర్యవేక్షణలో విజయవంతమైంది. మొత్తం 50 మంది వాలంటీర్లు వారం రోజుల పాటు గ్రామంలో పారిశుద్ధం, వైద్య శిబిరాలు, అవగాహన సదస్సుల ద్వారా విశేష సేవలందించారు. గ్రామస్తులు వాలంటీర్ల సేవలను అభినందించారు.

## నో డ్రగ్స్ నినాదంతో విజయవంతంగా ముగిసిన ఇటికలపల్లి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజ్, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏడవ రోజు కార్యక్రమాలు ఇటికల పల్లి దత్తత గ్రామంలో ఆదివారం విజయవంతంగా నిర్వహించ బడ్డాయి. నేటి కార్యక్రమాలను సే నో టు డ్రగ్స్ అండ్ ఆల్కహాల్ అనే థీమ్ తో అవగా హనకు కేటాయించారు. వాలంటీర్లు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. అనంతరం అవగాహన ర్యాలీ చేపట్టారు. గ్రామ ప్రజలకు, యువ తకు, విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, మద్యం వినియోగం వల్ల కలిగే శారీ క, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. అలాగే ఆరోగ్యక రమైన జీవన విధానం, స్వీయ నియంత్రణ, కుటుంబ -సమాజ బాధ్యతలు వంటి అంశాలపై చర్చించారు.

## అయ్యప్పస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం నవంబర్ 30 ప్రభాతవార్త అనంతపురం నగరంలోని రాంనగర్ 80ఫీట్ రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఆదివారం బ్రహ్మముహూర్తంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్టతో పాటు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి, ఆలయ నిర్వాహకులు, భక్తులు, మాలాదారులు తెల్లవారు జామున ఆలయానికి వెళ్లారు. అయ్యప్పస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అత్యంత శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలశార్చన, కలశ ప్రతిష్ఠ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నాడు. ఆలయంలో అన్ని కార్యక్రమాలు చాలా శాస్త్రోక్తంగా నిర్వహించారని నిర్వాహకులను, గురుస్వాములను అభినందించారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా తోడ్పాటును అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు..

# వైసిపి కోటి సంతకాల కార్యక్రమం ఒక పెద్ద డ్రామా

### - ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం విషయంలో ఉదారంగా స్పందిస్తున్నారు

### - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, నవంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణానికి వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం ఒక పెద్ద డ్రామా అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆమె పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మొత్తం 27 మందికి రూ.17.50 లక్షలు (ఎల్ఓసితోపాటు) మంజూరు కాగా వారిలో 19మందికి 12లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనంతపురం క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

కష్ట కాలంలో తమకు ఇంత పెద్ద ఎత్తున సహాయం చేస్తున్నారని లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి పేదవానికి వైద్యం అందాలని ప్రభు త్వం కృషి చేస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు తాజాగా చర్యలు చేపట్టిందని వివరించారు. మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో పూర్తిచేసి అన్ని వర్గాలకు వైద్యం వైద్య విద్య అందించాలని చూస్తోందన్నారు. కానీ వైసీపీ దీనిపై కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉండగా మెడికల్ కళాశాలలో పూర్తి చేయకుండా ఇప్పుడు ప్రభుత్వానికి అడ్డుపడుతున్నారన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మబోరని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# రాయలసీమ వారసత్వ స్ఫూర్తిని కవులు సమాజానికి అందించాలి

### - విశ్రాంత వైస్ ఛాన్సలర్ కాడ రామకృష్ణారెడ్డి పిలుపు - పెద్ద ఎత్తున కవులు హాజరు



మాట్లాడుతున్న విశ్రాంత వైస్ ఛాన్సలర్ కాడ రామకృష్ణారెడ్డి



సమావేశానికి హాజరైన కవులు

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ వారసత్వ స్ఫూర్తిని కవులు కళాకారులు సమాజానికి అందించాలి. రాయలసీమ సమాజం చైతన్యం కోసం కవులు చైతన్య వారధు లుగా నిలవాలని రాయలసీమ మహాకవిసమ్మేళనంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్రాంత ఉపకులపతి ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రాయల సీమ నేల చారిత్రక, సాంస్కృతిక నెలవైనదని భావితరాలకు ఆ వారసత్వ స్ఫూర్తిని కవులు సమాజానికి అందించాలని ఆయన కోరారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో డల్లాస్ ఏరియా రాయలసీమ అసోషియేషన్ సౌజన్యంతో అనంతపురము లోని జిల్లాపరిషత్ ప్రాంగణ సమావేశ మందిరంలో ఆదివారం 180 మంది కవులతో సీమ ప్రసిద్ధ ప్రదేశాలపై రాయల సీమ కవిసమ్మేళనం జరిగింది.

రాయలసీమ సాంస్కృతిక వేదిక సమన్వ యకర్త డా.అప్పిరెడ్డి, హరినాథరెడ్డి కవి సమ్మేళనాన్ని సమన్వయం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయి తలు బండి నారాయణ స్వామి, శాంతి నారాయణ, ఏలూరి యంగన్న, సడ్ల పల్లి చిద ంబరరెడ్డి తదితర సాహి త్య ప్రము ఖులు, విశ్రాంత ఆచార్యులు లక్ష్మినారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి, మానవతా రక్తదాతల బృందం కన్వీనర్ తరిమెల అమర నాథరెడ్డి, రైతుసంఘం నాయకులు శ్రీని వాసరెడ్డి, సీమ ప్రజా సంఘాల నాయకులు వెంక టేష్, రాహుల్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమంలో తమ సందేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి ఈ కార్యక్ర మంలో పాల్గొన్న కవులందరికి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

# ఎన్ఎస్ఎస్ నినాదం ప్రజాస్వామ్య జీవన సారాంశాన్ని ప్రతిబింబిస్తుంది

### - ప్రిన్సిఫాల్ క్రిష్ణకుమార్, చరిత్ర అధ్యాపకులు బి.వి.నారాయణరెడ్డి

### - నీలూరులో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




.ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను తెలియజేస్తున్న పిఓ అక్కులన్న.



.సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటరీలు.

పామిడి, నవంబర్ 30 ప్రభాతవార్త

'నేను కాదు నువ్వు' అనే ఎన్ఎస్ఎస్ నినాదం ప్రజాస్వామ్య జీవన సారాం శాన్ని ప్రతిబింబిస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిఫాల్ క్రిష్ణకుమార్, చరిత్ర అధ్యాపకులు బి.వి. నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని నీలూరు గ్రామంలో గత వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ పిఒ అక్కులన్న ఆద్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరం ఆదివారం ముగిసింది. ఈసందర్బంగా క్రిష్ణకుమార్, బి.వి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సేవకులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ యొక్క తత్వశాస్త్రం మంచి సిద్దాంతం అని ఇది ఒక వ్యక్తి సంక్షేమంపై ఆధా రపడి ఉంటుందనే నమ్మకాన్ని కలిగిస్తుందన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి విభాగం యువ విద్యార్థు లకు సమా జసేవను అందించటంలో ఆచరణాత్మక అనుభవాన్ని అందిస్తుం దని తద్వార అభివృద్ధి యొక్క అన్నిరంగాల్లో స్వచ్చంద సేవకుల ను సమగ్ర ంగా పెంపొం దిస్తుందని తెలిపారు. పిఒ అక్కులన్న మాట్లాడుతూ ఎన్ఎస్ ఎస్ వాలంటరీలను సమాజసేవ పట్ల నిస్వార్థ సేవను కొనసాగించటానికి ప్రేరేపిస్తుందని తెలియ జేశారు. ఎన్ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ద్వార నీలూరు గ్రామంలో మొక్కలు నాటడం, వీధులను శుభ్రం చేస్తూ మట్టితో గుంతలను పూడ్చటం, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహణ కల్పించటం, మూడ నమ్మకాలను నమ్మవద్దని మత్తు పదార్థాలతో జీవితాలను అతలా కుతలం చేసుకోవద్దని వాటికి వ్యతిరేకంగా అవగా హనను పెంపొందించటం, అక్షరా స్యతను పెంచటం, బాల్య వివాహాల కారణంగా ఉత్పన్నమయ్యే అనర్థాలను ప్రజలకు వివరించటం జరిగిందని వెల్లడించారు. ఈకార్యక్రమ ంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణమూర్తి పదవి విరమణ సన్మాన కార్యక్రమం

### - కృష్ణమూర్తి సేవలను కొనియాడిన ప్రముఖులు



కృష్ణమూర్తి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం కార్పొరేషన్ పరిధిలో వివిధ హోదాల్లో అంకితభావంతో పనిచేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న జూనియర్ అసిస్టెంట్ కృష్ణమూర్తి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సేవా భావంతో కృష్ణమూర్తి చేసిన సేవలను పలువురు ప్రముఖులు, ఉద్యోగ సంఘాల నేతలు, తోటి ఉద్యోగులు కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. అనంతపురం నగరంలోని మొదటి రోడ్డులోని శివాలయంలో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బ్రాహ్మణ కల్ కృష్ణమూర్తి (కిట్టు)ను ఘనంగా సత్కరించారు. 37ఏళ్ల 2 నెలలుగా అనంతపురం కార్పొరేషన్ వివిధ హోదాలతో జూనియర్ అసిస్టెంట్ పనిచేసి పదవి విరమణ చేసిన సందర్భంగా బ్రాహ్మణ కల్ కృష్ణమూర్తి, ఆయన సతీమణి అనంత కుమారి దంపతులను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.హొన్నూరప్ప, జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్, రామలింగయ్య, వి.హుస్సేన్ పీరా, జాయింట్ సెక్రెటరీ పాములాయ్ భాను ప్రకాష్, అనంతపురం కార్పొరేషన్ అధికారులు, వివిధ హోదాల్లో ఉన్న వివిధ శాఖల అధికారులు, నాయకులు, వారి చిన్ననాటి స్నేహితులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

# మనసంతా నెట్టికంటికి..కాలినడకన కసాపురానికి..!

### ః యాడికి నుంచి కసాపురానికి మారుతి మాలధారులు



పాదయాత్రతో కసాపురానికి వెళుతున్న మాలధారులు

యాడికి(తాడిపత్రి), నవంబరు30, ప్రభాతవార్త ః

మారుతిపై మనసంతా లగ్నం చేసి మండల దీక్ష చేపట్టిన మాలధారులు ఆదివారం పాదయాత్రతో యాడికి నుంచి కసాపురానికి తరలి వెళ్లారు. నెట్టికంటి ఆంజనేయస్వామి దర్శనానికి 63 కి.మీ. మేర కాలినడకన వెళ్లి మాలధారణ విరమించనున్నట్లు వారు తెలిపారు. పల్లకిలో పవన సుతున్ని ఆసీనున్ని చేసి భుజాలపై మోస్తూ కసాపురానికి తరలి వెళ్లడం విశేషం. స్థానిక చింతవనం ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇరుముడి ధరించి భక్తిభావంతో మాలధారులు పాదయాత్రను ప్రారంభించారు. కుటుంబ సభ్యులు, భక్తులు వారికి కానుకలు సమర్పించి సాగనంపారు. మాలధారుల వెంట వారి దారి ఖర్చులు భరిస్తూ వారితో పాటు కానిస్టేబుల్ పవన్ కుమార్ రెడ్డి కూడా పాదయాత్రలో పాల్గొనడం గమనార్హం. ప్రతి ఏటా మారుతి మాల ధరించే నాగశేఖర్(బొట్టు శేఖర్), చుక్కలూరు బద్రినాథ్‌రెడ్డి లతో పాటు 13 మంది మాలధారులు కాలినడకన కసాపురానికి వెళ్లినవారిలో ఉన్నారు.

# ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యత ఉండాలి : ఎమ్మెల్యే దగ్గుపాటి




ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడు తున్న ఎమ్మెల్యే

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యత ఉండాలని... అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. కమలా నగర్ లోని రఘువీరా టవర్స్ వద్ద టిడిపి 15వ డివిజన్ ఇంచార్జ్ విక్రమ్ సింగ్ రాజ్ పురోహిత్, శోభా శారీస్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. రఘువీరా టవర్స్ సెల్లార్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కిమ్స్ సవేరా ఆసుపత్రి సహకారంతో ఇక్కడ గుండె, కంటి, దంతాలకు సంబంధించిన వాటికి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు 15వ డివిజన్ ఇన్చార్జ్ విక్రమసింగ్ రాజ్ పురోహిత్ వైద్య శిబిరం నిర్వహించి, మన సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సమాజానికి ఖర్చు చేయడం అన్నది గొప్ప విషయం అన్నారు. కేవలం ఒక 15వ డివిజన్ లో మాత్రమే కాకుండా ఇతర డివిజన్లో కూడా ఇలా ంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచిం చారు. ప్ర భుత్వం అన్ని వర్గాల వారికి వైద్యం అందేలా చూ స్తోందని.. అయితే ఇలాంటి వైద్య శిబిరాలు కూడా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన వం తుగా సహకారం ఎప్పటికీ ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇన్‌సర్వీసు టీచర్లకు బిఎడ్‌కోర్సు చదువుకునే అవకాశం కల్పించాలి



వినతిపప్రతం అందజేస్తున్న ఎంఈఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇన్‌సర్వీసు టీచర్లకు బిఎడ్ కోర్సు చదువుకునే అవకాశం కల్పించాలని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్‌రాజును ఎంఈ ఎఫ్ నేతలు కోరారు. ఆదివారం వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ.. ఏపిలో 8 జిల్లాలకు చెందిన 70 మంది ఎస్సీ, ఎస్టీ టీచర్లకు ఇన్ సర్వీసులో బిఎడ్ కోర్సు చదవడానికి అనుమతి ఇప్పించాలని కోరారు. జిఓ నెంబర్ 342 ప్రకారం 1977నుంచి ఎస్సీ, ఎస్టీ టీచర్లు/ ఉద్యోగులు తదుపరి పదోన్నతికి అవసరమైన విద్యార్హతలు సాధించుకుం టున్నారు. ఇలాంటి అవకాశాన్ని ఈ సంవత్సరం కూడా కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, నగేష్, సంఘం నేతలు పాల్గొన్నారు.

## నేటి నుంచి కూచ్ బిహార్ ఆంధ్ర-కర్ణాటక అండర్-19 టోర్నీ

### - ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి వెల్లడి



మ్యాచ్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు, క్యాప్టెన్లు

అనంతపురం సిటీ, నవంబర్ 30 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా సోమవారం నుంచి కూచ్ బిహార్ ఆంధ్ర-కర్ణాటక అండర్-19 జట్ల మధ్య ట్రోఫీ జరగనుందని ఏడిసిఏ కార్యదర్శి యుగం ధర్‌రెడ్డి పేర్కొన్నారు. బిసిసిఐ కూచ్‌బిహార్ ట్రోఫీ మ్యాచ్‌లలో భాగంగా నాలుగు రోజులపాటు ఆంధ్ర-క్రికెట్ అసోషియేషన్ కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోషి యేషన్ జట్ల మధ్య మ్యాచ్‌లు నిర హించడం జరుగు తోందన్నారు. రాయలసీమ క్రీడా మైదానంలో జరగనున్న మ్యాచ్‌లకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆయన పేర్కొ న్నారు. మ్యాచ్‌ల ఏర్పాట్లు ఆంధ్రక్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు పరిశీలి ంచి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇరు జట్లు కెప్టెన్లు, మేనేజర్లతో ఏసిఏ ప్రతినిధులు ఆదివారం మ్యాచ్ నిర్వాహణపై చర్చించారు. ఇరు జట్లు క్రీడా మైదానంకు చేరుకుని ప్రాక్టీస్‌ను ఆదివారం చేశారు.

## జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో ఏఎన్ఆర్ పాఠశాల విద్యార్థి ఎం.హర్షనవనీత్‌రెడ్డి ప్రతిభ



బహుమతి అందుకుంటున్న విద్యార్థి ఎం.హర్షనవనీత్‌రెడ్డి



ఎం.హర్షనవనీత్‌రెడ్డిని అభినంది స్తున్న తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని అనంత ఇంగ్లీష్ మీడియం విశ్వం ఎడ్విటెక్ సంస్థ ఎండి జోనల్ మేనేజర్ శివాంజినేయులు, ట్రైనర్ హెడ్ ఆంజినేయులు, ట్రైనర్ కబీర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి అబాకస్ పోటీలు నిర్వహించారు. ఇందులో సీనియర్ లెవెల్-3, సీనియర్ లెవెల్ విజువలైజేషన్ విభాగాలలో ఎఎన్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివే 6వ తరగతి విద్యార్థి ఎం.హర్షనవనీత్‌రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో ఛాంపియన్‌గా నిలిచాడు. దీంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి తల్లిదండ్రులు అభినందించి సంతోషాన్ని వ్యక్త పరిచారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి కె.యం.షకీల్ షఫీ ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న కెయం.షకీల్ షఫీ

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కెఎం.షకీల్ షఫీ ఆర్థిక సాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల మేరకు.. అనంతపురం రామచంద్ర నగర్ ఫ్లైఓవర్ పైన ఆక్సిడె ంట్‌లో కాసిఫ్ తీవ్ర గాయాలపాలయ్యాడు. దీంతో అతను కోమాలోకి వెళ్లడ ంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరు తీసుకువెళ్లగా అక్కడి డాక్టర్లు సుమా రుగా 5 లక్షల వరకు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తెలి యజేశారు. విషయం తెలుసుకున్న మిత్రబృందం రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం.షకీల్ షఫీకి విషయాన్ని వివరించగా షకీల్ షఫి తక్షణమే స్పందించి 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులందరికీ కాసిఫ్ కుటుంబ సభ్యులు, వారి మిత్ర బృందం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## గురజాడ వెంకట అప్పారావు ఆశయాలను సాధిద్దాం

### - అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)



గురజాడ అప్పారావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మహిళలు

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళుల ర్పిస్తూ ఆయన నినాదాలు అయినా " దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా " అనే గేయాన్ని ఒక ర్యాలీ రూపంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్యామల మాట్లాడుతూ.. గురజాడ అప్పా రావు చేసినటువంటి పనులను, త్యా గాలను వివరించారు. మహిళల విద్య అవసరమని బాల్య వివాహాలను అరికట్టాలని ఆయన చెప్పిన మాటలను ఈ తరం యువత అనుసరించాలని ఆయన అడుగుజాడల్లో నడిస్తే సమ సమాజం తయార వుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామల, చంద్రిక అశ్విని, శంషాద్, ఫర్యాది, పద్మావతి రేణుకమ్మ, లక్ష్మినరసమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విందుకు హాజరైన ఆలూరు సాంబశివారెడ్డి



ఆలూరు సాంబశివారెడ్డికి స్వాగతం పలుకుతున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు



విందు కార్యక్రమంలో ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన గోవిందరెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం బాట్‌లో సుంకులమ్మ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సోదనపల్లి సర్పంచు గోపాల్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సర్పంచు భార్గవి, వెంకటశివారెడ్డి, మధురెడ్డి, నల్లపరెడ్డి, రమణారెడ్డి, గార్లదిన్నె మండలం వైఎస్ఆర్‌సిపి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.